పాలకుర్తి
# వాణి
TGTEL/25/A2341
మన పల్లె.. మన ముచ్చట్లు




సంపుటి : 01 | సంచిక : 04 | 05.09.2025 | శుక్రవారం | పేజీలు : 02



## మరమ్మతు పనులను
# స్పీడప్ చేయాలి

- కామారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- వర్షాలతో దెబ్బతిన్న వంతెనల పరిశీలన

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న కామారెడ్డి జిల్లాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పర్యటించారు. లింగంపేట మండలం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీసారు. బాధితులకు అండగా ఉంటామని సీఎం హామీ ఇచ్చారు. స్థానికులతో మాట్లాడి సాయం చేస్తామని ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. వరదల సమయంలో వంతెన పరిస్థితులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. అధికారులతో మాట్లాడారు. తాత్కాలిక మరమ్మతులతో పాటు శాశ్వత వంతెన నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మరల పునరావృతం కాకుండా శాశ్వత నిర్మాణాలు, చెక్ డాం తరహా నిర్మాణాలు సాధ్యా అసాధ్యాలను పరిశీలించాలన్నారు. పూర్తిస్థాయి అంచనాలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. పర్యటనలో ముఖ్యమంత్రి మహిళలను స్థానికులను ఆప్యాయంగా పలకరించారు. వారితో ముచ్చటించారు. యోగక్షేమాలను తెలుసుకున్నారు. చంద్రుగోండ లో.. 'అందరూ..సంతోషంగా ఉన్నారా? మేం వచ్చాక రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇచ్చాం.. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.. మీ ఊర్లో ఎందరికి ఇళ్లు వచ్చాయి..?'



బెండాలపాడులో గృహప్రవేశాల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మహిళలను ఆరా తీశారు. సీఎం ప్రశ్నకు మహిళలంతా ముక్తకంఠంతో వచ్చాయని సమాధానం చెప్పారు. దీంతో సీఎం స్పందిస్తూ.. 'మీ కళ్లల్లో సంతోషమే మీరు ఎంత ఆనందంగా ఉన్నారో చెబుతోంది' అన్నారు.

## మహిళలను కోటేశ్వర్లలను చేడమే
# ప్రభుత్వ లక్ష్యం

- స్టేషన్‌ఘన్‌పూర్‌లో వనిత టీ స్టాల్ ప్రారంభం
- పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్



**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్ :**

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వనిత టీ స్టాల్ ప్రారంభించిన రాజమ్మను ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ అభినందించారు. అందరికి రుచికరమైన టీ అందించి ప్రజల మన్ననలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పని చేస్తోందని తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా డ్వాక్రా సంఘాలకు బ్యాంక్ లింకేజి, వడ్డీ లేని రుణాలు అందించడం, మహిళా



పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ ప్లాంట్లు, పౌల్ట్రీ, డైరీ ఫామ్ లు, రైస్ మిల్లులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, భద్రతకు, ఆర్థిక సావలంబనకు పెద్ద పీట వేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడివో, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన డీసీపీ | 2 | గణపయ్యకకు నాయిని పూజలు





## గణనాథునికి నైవేద్యం, కుంకుమార్చన



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** మండల కేంద్రమైన రాజీవ్ చౌరస్తాలోని గజానన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 516 రకాల నైవేద్యాలను గణనాథునికి ఉత్సవ సమితి వారు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. గుడివాడ విగ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చార గుండ్ల శివ అధ్యక్షతన స్వామివారికి మహిళలు ప్రత్యేక పూజలతో కుంకుమార్చన నిర్వహించారు.



## బాల్య వివాహాలపై అవగాహన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** స్కోప్ సంస్థ చైర్మన్ డా.బండి సాయన్న, జనగామ జిల్లా కోఆర్డినేటర్ గడ్డం మనోజ్ కుమార్ ఆదేశాల మేరకు జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహర్షి విద్య మందిర్ పాఠశాలలోని పిల్లలకు బాల్యవివాహ చట్టాలు, బాల్యవివాహాలు చేసుకోవడం వలన వచ్చే ఇబ్బందులు నష్టాల గురించి ప్రతినిధులు వివరించారు. పిల్లలకి అవగాహన కల్పించారు. అలాగే ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ :1098 పోలీస్ :100 స్కోప్ సంస్థకు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో స్కోప్ ఎన్జీవో దూసరి తరుణ్, స్కూల్ హెడ్ మాస్టర్ . P. V. చారీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**మన పల్లె ముచ్చట్లు..**



## చెట్ల కొమ్మలకు గిజిగాడి గూళ్లు!

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం రాఘవపురం ఎక్స్ రోడ్ నుంచి అయ్యం గారిపల్లె, ఈరవెన్ను, తిరుమలగిరి గ్రామాలకు వెళ్లే రహదారి మార్గంలో ఓచోట గిజిగాడి గూళ్లతో చెట్లు ఆకట్టుకునేలా ఉన్నాయి. ఆయా గూళ్లు చూపరులను సైతం కనువిందు చేసేలా ఉన్నాయి. ఈ మార్గం గుండా ఎక్కువగా రైతులు రాకపోకలు సాగిస్తుంటారు. ఆ చిత్రాన్ని ప్రజావాణి ప్రతినిధి కెమెరాలో బంధించారు.





## ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

**పాలకుర్తివాణి పాలకుర్తి :** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని చెన్నూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్కూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దరికీ శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షు ు కారుపోతుల వేణు, ప్రధాన కార్యదర్శి కారుపోతుల వెంకటయ్య, ఉపాధ్యక్షులు జంపాల అంజయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు దొంతమల్ల గణేష్, మాదాసు హరీష్, నారగాని ప్రభాకర్, పన్నీరు వెంకన్న పాల్గొన్నారు.

## నిమజ్జన కుంట పరిశీలించిన డీసీపీ



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండలం కేంద్రంలోని కోనమ్మకుంట చెరువు వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ గురువారం సందర్శించారు. గణేష్ నిమజ్జనం కోసం చేస్తున్న ఏర్పాటులను పరిశీలించారు. పాలకుర్తి టౌన్ లో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా, అదేవిధంగా నిమజ్జనం చేసే సమయంలో ఎవరు ప్రమాదాల గురి కాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ పవన్ కుమార్ డిసిపి వెంట ఉన్నారు.



## ఆదాము భౌతిక దేహానికి ఎమ్మెల్యేల నివాళి

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంగారపు అమృతరావు తండ్రి గంగారపు ఆదాము అనారోగ్యంతో మరణించారు. గురువారం భౌతిక దేహానికి ఎమ్మెల్యేలు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్ పరామర్శించిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో నాయిని దంపతులు



పాలకుర్తి వాణి, హనుమకొండ : నగరాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు సందడిగా కులాహలంగా సాగుతున్నాయి. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆయన సతీమణి నీలిమ హనుమకొండ వరంగల్ నగరంలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు. పూజలు నిర్వహించారు. ప్రజలందరూ గణపతి బప్పా ఆశీస్సులతో ఆనందంగా, ఆరోగ్యంగా, అభివృద్ధితో జీవించాలనీ కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## నిధుల కేటాయింపుపై బ్రాహ్మణ సంఘం హర్షం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వివేకానంద ఓవర్సీస్ విదేశీ విద్య కోసం రూ. 25 కోట్లు నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బ్రాహ్మణసంక్షేమ పరిషత్ వైస్ చైర్మన్ ఐఏఎస్ శైలజకు బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ ప్రెసిడెంట్ సుశీల్ కుమార్, డాక్టర్ వింజమూరు సుధాకర్, ఎండోమెంట్స్ అడ్వైజర్ గోవింద హరికి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ కుమార్ శర్మ హర్షం వ్యక్తం చేశారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph :**9866366702**, RNI: TGTEL/25/A2341